ప్రజాజ్యోతి దినపత్రికకు
ప్రతి అక్షరం ప్రజల కోసం

# విలేకరులు కావలెను

ప్రజాజ్యోతి దినపత్రికకు మండలాల వారీగా
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.

కరీంనగర్: కరీంనగర్ క్రైం, కరీంనగర్ కార్పొరేషన్, కొత్తపల్లి, కరీంనగర్ రూరల్, ఇల్లందకుంట, గన్నేరువరం,

పెద్దపల్లి: పెద్దపల్లి క్రైం, పెద్దపల్లి టౌన్, జూలపల్లి, ఎలిగేడు, యైటింక్లయిన్ కాలనీ, ఓదెల, మంథని రూరల్.

జగిత్యాల: రాయికల్, గొల్లపల్లి, వెల్గటూర్, ఇబ్రహీంపట్నం, మల్లాపూర్.

రాజన్న సిరిసిల్ల: సిరిసిల్ల క్రైం, చందుర్తి, రుద్రంగి, వేములవాడ రూరల్, బోయినిపల్లి, వీర్నపల్లి, ఇల్లంతకుంట.

ఇంటర్వ్యూ తేది: 19-01-2026

ప్రజాజ్యోతి ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యాలయం
సాయిక్రిష్ణ థియేటర్ టు ఉమెన్స్‌కాలేజ్ రోడ్, భగత్‌నగర్, కరీంనగర్.
సంప్రదించాల్సిన నంబర్: 8333998076

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
ఆదివారం 18-1-2026 పేజీలు : 10

## మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు పట్టం కట్టండి

- కరీంనగర్ ను అత్యద్భుతంగా తీర్చిదిద్దుతాం
- అవినీతిలో బిఆర్ఎస్ గిన్నిస్ బుక్ రికార్డు
- కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్



3 లో..

## ఆపన్న హస్తం కోసం ఎదురుచూపులు

శస్త్ర చికిత్స చేస్తేనే నయం అవుతుందంటున్న వైద్యులు

9



# లాటరీ పద్ధతి ద్వారా మహిళా రిజర్వేషన్ వార్డుల ఖరారు..

### జిల్లా కలెక్టర్ డాక్టర్ పమేలా సత్పతి



కరీంనగర్ బ్యూరో,జనవరి -17 (ప్రజాజ్యోతి): లాటరీ పద్ధతి ద్వారా జిల్లాలోని 3 మున్సిపాలిటీలు, కరీంనగర్ కార్పొరేషన్ కు మహిళా రిజర్వేషన్ వార్డులు ఖరారు చేసినట్లు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు మున్సిపల్ వార్డులలో మహిళ రిజర్వేషన్ ఖరారు చేసే ప్రక్రియను శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా **జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ** ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు మున్సిపల్ వార్డులలో మహిళలకు రిజర్వేషన్ కేటాయింపు ప్రక్రియ పారదర్శకంగా లాటరీ పద్ధతి ద్వారా పూర్తి చేయడం జరిగిందని అన్నారు. ప్రతి మున్సిపాలిటీకి సంబంధించి వార్డుల వారీగా రిజర్వేషన్ స్థితిగతులను తెలుపుతూ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో చొప్పదండి హుజురాబాద్ జమ్మికుంట మున్సిపాలిటీలలో, కరీంనగర్ కార్పొరేషన్ లో వార్డుల వారిగా కేటాయించిన రిజర్వేషన్ వివరాలను

మిగతా 2లో...

# జాతీయస్థాయి ఇన్‌స్పైర్ మనక్ సైన్స్ ఎగ్జిబిషన్‌కు ఎంపికైన పారమిత విద్యార్థి



**కరీంనగర్ టౌన్, జనవరి 17( ప్రజాజ్యోతి):**
కరీంనగర్ పట్టణంలోని పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థి అర్ర వికాస్, ఈ నెల 7 నుండి 9 వరకు కామారెడ్డిలోని విద్యా నికేతన్ ఉన్నత పాఠశాలలో జరిగిన రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్‌లో అత్యంత ప్రతిభను కనబరిచి జాతీయ ఇన్‌స్పైర్ మనక్ సైన్స్ ఎగ్జిబిషన్‌కు ఎంపికయ్యాడని పాఠశాల డైరెక్టర్ కె. హనుమంత రావు తెలిపారు. ఈ రాష్ట్ర స్థాయి సైన్స్ ప్రదర్శనను తెలంగాణ ప్రభుత్వ సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగం (డి. యస్. టి.), పాఠశాల విద్యా శాఖ, ఎస్.సి.ఇ.ఆర్.టి. సహకారంతో నిర్వహించింది. వికాస్ రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్‌లో తన "బహుళ ప్రయోజన సౌరశక్తి అధ్యయన డెస్కు ఆవిష్కరణను ప్రదర్శించాడు. ఈ రాష్ట్రస్థాయి ప్రదర్శనలో తెలంగాణ రాష్ట్రం నలుమూలల నుండి మొత్తం 330 మంది విద్యార్థులు పాల్గొన్నారు.జాతీయ ప్రదర్శనలో పాల్గొనడానికి మొత్తం కరీంనగర్ జిల్లా నుండి ఎంపికైన ఏకైక విద్యార్థి వికాస్ కావడం, తెలంగాణ రాష్ట్రం నుండి ఎంపికైన 32 మంది విద్యార్థులలో ఒకడిగా నిలవడం గమనార్హం. జాతీయస్థాయి ఇన్‌స్పైర్ అవార్డ్ మనక్ సైన్స్ ఎగ్జిబిషన్ సెప్టెంబర్ 2026, న్యూఢిల్లీ లో జరగనుంది. రాష్ట్రస్థాయి ముగింపు వేడుకలకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన పాఠశాల విద్యా కమిషనర్, డైరెక్టర్ ఇ.నవీన్ నికోలస్, ఎమ్మెల్సీ అంజి రెడ్డి, ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డితో పాటు ఇతర ప్రముఖులు వికాస్‌ను మెరిట్ సర్టిఫికేట్ జ్ఞాపికతో సత్కరించారు.వికాస్ తన గైడ్ టీచర్ లలిత్ మోహన్ సాహు మార్గదర్శకత్వంలో, విద్యార్థులు, ఇతర నిపుణుల ప్రయోజనం కోసం ఒక వినూత్నమైన "బహుళ ప్రయోజన సౌరశక్తి డెస్కును రూపొందించాడు. ఈ రూపొందించిన ఉత్పత్తి యొక్క ముఖ్య లక్షణాలు సౌరశక్తితో పనిచేయడం, పర్యావరణ హితమైనది, బహుళ ప్రయోజనకారి, తక్కువ ధర, సులభంగా మోసుకెళ్లగలిగేది. ఈ రూపొందించిన సౌరశక్తి యంత్రాన్ని అనేక ప్రయోజనాల కోసం ఉపయోగించవచ్చు. ఈ ఉత్పత్తిని విద్యా సంస్థలలో, కార్యాలయ గదులలో, నివాస గదులలో, హెూమ్ ఆఫీసులలో, సమావేశ మందిరాలలో పోడియం వలె మరియు ప్రత్యేక అధ్యయన గదులలో ఉపయోగించవచ్చు. శ్రీ లలిత్ మోహన్ సాహు మార్గదర్శకత్వంలో పారమిత విద్యార్థులు జాతీయ ఇన్‌స్పైర్ మనక్ సైన్స్ ఎగ్జిబిషన్‌లో పాల్గొనడానికి వరుసగా నాలుగో సంవత్సరం ఎంపిక కావడం గర్వించదగ్గ విషయం.ఈ సందర్భంగా పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇ. ప్రసాద్ రావు, పాఠశాల డైరెక్టర్లు ప్రసూన, రష్మిత, రాకేష్, అనుకర్ రావు , వి. యు. యం. ప్రసాద్, వినోద్ రావు , హనుమంతరావు, జిల్లా సైన్స్ అధికారి జయపాల్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు గోపీ కృష్ణ, కోఆర్డినేటర్ రవీంద్ర పాత్రో జిల్లా కు కీర్తిని తెచ్చిన విద్యార్థి ని, గైడ్ టీచర్ ని అభినందించారు.

# లాటరీ పద్ధతి ద్వారా మహిళా రిజర్వేషన్ వార్డుల ఖరారు

**జిల్లా కలెక్టర్ డాక్టర్ పమేలా సత్పతి**




**కరీంనగర్ బ్యూరో,జనవరి -17 (ప్రజాజ్యోతి):**
లాటరీ పద్ధతి ద్వారా జిల్లాలోని 3 మున్సిపాలిటీలు, కరీంనగర్ కార్పొరేషన్ కు మహిళా రిజర్వేషన్ వార్డులు ఖరారు చేసినట్లు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు మున్సిపల్ వార్డులలో మహిళ రిజర్వేషన్ ఖరారు చేసే ప్రక్రియను శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా **జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ** ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు మున్సిపల్ వార్డులలో మహిళలకు రిజర్వేషన్ కేటాయింపు ప్రక్రియ పారదర్శకంగా లాటరీ పద్ధతి ద్వారా పూర్తి చేయడం జరిగిందని అన్నారు. ప్రతి మున్సిపాలిటీకి సంబంధించి వార్డుల వారీగా రిజర్వేషన్ స్థితిగతులను తెలుపుతూ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో చొప్పదండి హుజురాబాద్ జమ్మికుంట మున్సిపాలిటీలలో, కరీంనగర్ కార్పొరేషన్ లో వార్డుల వారిగా కేటాయించిన రిజర్వేషన్ వివరాలను తెలుపుతూ లాటరీ పద్ధతి ద్వారా ఎస్టీ, ఎస్సీ, బీసీ, జనరల్ వారీగా మహిళలకు కేటాయించే వార్డులను లాటరీ పద్ధతిలో ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫోల్ దేశాయ్, రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# జమ్మికుంట మున్సిపల్ రిజర్వేషన్లు ఖరారు

**చైర్మన్ రిజర్వేషన్ ఎస్సీ జనరల్**




**జమ్మికుంట, జనవరి 17 ( ప్రజాజ్యోతి ):**
జమ్మికుంట మున్సిపల్ వార్డుల రిజర్వేషన్లు ఎట్టకేలకు శనివారం సాయంత్రం జిల్లా కేంద్రంలో కలెక్టర్ సమక్షంలో ఖరారు కావడంతో పట్టణంలో ఎన్నికల సందడి మొదలైంది. జమ్మికుంట మున్సిపాలిటీలో మొత్తం 30 వార్డులకు సంబంధించి రిజర్వేషన్ల ప్రక్రియను అధికారులు అధికారికంగా ఖరారు చేశారు. ఈసారి మున్సిపల్ చైర్మన్ పదవిని 'ఎస్సీ జనరల్ల కేటగిరీకి కేటాయించడంతో ఆయా వర్గాల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. జనాభా ప్రాతిపదికన, మహిళలకు సముచిత స్థానం కల్పిస్తూ ఎక్కువ వార్డులు కేటాయిస్తూ రూపొందించిన ఈ జాబితాలో అన్ని వర్గాలకు ప్రాధాన్యత లభించింది. వార్డుల వారీగా కేటాయింపులు గమనిస్తే, సామాజిక సమీకరణాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. బిసి జనరల్ 11, 21,28,29,బిసి మహిళా 1,6,12,26, ఎస్ టి 18,ఎస్సీ జనరల్: 8,16,17, ఎస్సీ మహిళా 5,10,24, జనరల్ 4,7,9,19,23,27,30, జనరల్ మహిళా 2,3,13,14,15,20,22,25 మహిళలకు 50 శాతం రిజర్వేషన్ల నిబంధన మేరకు అత్యధిక వార్డుల్లో మహిళా అభ్యర్థులు బరిలో నిలవనున్నారు.

# విశ్వవిద్యాలయ క్రికెట్ టోర్నమెంట్ ఎంపికలు



**కరీంనగర్ టౌన్, జనవరి17 (ప్రజాజ్యోతి):**
శాతవాహన విశ్వవిద్యాలయంలోని క్రీడా ప్రాంగణంలో దక్షిణ మండల అంతర్ విశ్వవిద్యాలయ క్రికెట్ క్రీడ ఎంపికలు మొదలయ్యాయి. ఈ పోటీలకు ముఖ్యఅతిథిగా రిజిస్ట్రార్ ఆచార్య సతీష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్ విశ్వవిద్యాలయ పోటీలను విశ్వవిద్యాలయం చాలా ప్రతిష్టాత్మకంగా తీసుకుందని పేర్కొన్నారు. క్రీడాకారులు విశ్వవిద్యాలయానికి బహుమతులు తీసుకురావాలని కోరారు. క్రీడాకారులు తమ నైపుణ్యాలనుపెంచుకోవడానికి,మౌలికవసతులుమెరుగుపరుచుకోవడానికి కావలసిన నిధులను సమకూరుస్తామని తెలిపారు. క్రీడాకారులు తమ శక్తి మేరకు ఆటను ప్రదర్శించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీ డా.నజీముద్దీన్ మునవర్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ డా.కృష్ణకుమార్, పిడి విజయ్ కుమార్, దినేష్, సురేష్, డా. అజయ్, డా. కిరణ్, కుతాడి శ్రీను, వివిధ కళాశాలల క్రికెట్ టీంలు పాల్గొన్నాయి.

# 48వ డివిజన్ లో కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ



**కరీంనగర్ టౌన్, జనవరి 17 (ప్రజాజ్యోతి):**
నగరంలోని 48వ డివిజన్ విద్యానగర్ లో కాంగ్రెస్ పార్టీ నాయకుడు మేకల నరసయ్య , ఎన్ఎస్‌యూఐ నాయకులు మునిగంటి అనిల్ ల ఆధ్వర్యంలో నగర కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యులు అంజన్ కుమార్ కాంగ్రెస్ పార్టీ జెండానుశనివారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా అంజన్ కుమార్ మాట్లాడుతూ త్వరలో జరగబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో డివిజన్ కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం నాయకులు సమన్వయంతో పని చేయాలని ఆకాంక్షించారు. అన్ని వర్గాల ప్రజల ఆశీర్వాదంతో అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అర్బన్ బ్యాంకు చైర్మన్ కర్రా రాజశేఖర్ , మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షులు నాయకులు తాజ్ ఉద్దీన్, బీసీ సెల్ టౌన్ అధ్యక్షులు బోనాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళాలను వేదిస్తే క్రిమినల్ కేసులు,చందుర్తి,ఎస్.ఐ, జె. రమేష్.

**వేములవాడ, జనవరి, 17: ప్రజాజ్యోతి.**
ఇంస్టాగ్రామ్ ద్వారా మైనర్ బాలిక కి అసభ్యకరమైన మెసేజ్లుచేస్తూ , ప్రేమిస్తున్నానంటూ వేధిస్తున్న మైనర్ బాలుడు పై కేసు నమోదు చేసినట్లు ఒక ప్రకటనలో చందుర్తి ఎస్. ఐ. జె. రమేష్ తెలిపారు..పూర్తికథనంప్రకారంమైనర్‌బాలుడుతనఇంస్టాగ్రామ్ఐడినుండిమైనర్‌బాలికఇంస్టాగ్రామ్ఐడికిఅసభ్యకరమైనసందేశాలుపంపిస్తూమరియుతననుప్రేమించాలని,లేదంటేమీతల్లిదండ్రులకునీగురించిఅసభ్యకరంగాచెప్తానంటూబెదిరిస్తున్నడనిదరఖాస్తుమేరకు మైనర్ బాలిక తల్లి ఫిర్యాదుమేరకుఫోక్సోకేసునమోదుచేసిదర్యాప్తుచేస్తున్నట్లు,మరియుఎవరైనాసోషల్,మీడియావేదికగాఅసభ్యకరమైనసందేశాలుపంపిస్తూఅమ్మాయిలనువేధించినట్లుఫిర్యాదుఅందినచోవారిపైకఠినచర్యలుతీసుకుంటామని తెలిపారు..

# అభివృద్ధితోనే విమర్శలకు సమాధానం

**విద్య,ఉపాధి అవకాశాలు కల్పించమే లక్ష్యంగా ముందుకు**

**రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్**



**గోదావరిఖని , జనవరి 17(ప్రజా జ్యోతి):** తన పై చేస్తున్న విమర్శలకు అభివృద్ధితోనే సమాధానం చెబుతామని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ పునరుద్ఘాటించారు.శనివారం రామగుండం కార్పొరేషన్ ఆద్వర్యంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించారు.దీనిలో భాగంగా ఎయిట్ ఇంక్ లైన్ కాలనీ లో రూ.30 లక్షలతో డైలీ మార్కెట్ అభివృద్ధి పనులు,గోదావరిఖని చౌరస్తాలో రూ50 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన వీధుల పేర్ల సూచిక బోర్డులు ప్రారంభించారు.అనంతరం రామగుండంలో రూ.20కోట్ల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శంఖు స్థాపన చేశారు.ఈ సంధర్భంగా రామగుండం మజీద్ కార్నర్ వద్ద నిర్వహించిన భారీ బహిరంగ సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యానికి గురైందని,ప్రాభవం కోల్పోతున్న ఈ ప్రాంతానికి పునర్ వైభవం తీసుకురావాలనే సంకల్పంతో పట్టు వదలకుండా పోరాటం చేసి ఎం ఎల్ ఎ గా ఎన్నికయ్యాయన్నారు.తనపై విశ్వాసంతో గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతగా ఎం ఎల్ ఎ గా ఎన్నికైన నాటి నుండి రోజుకు 18గంటలుపనిచేస్తూనగరాభివృద్ధికికృషిచేస్తున్నామన్నారు.రామగుండం పట్టణంనుండినలువైపులా లింగాపూర్,అంతర్గాశీ,కుందనపల్లి,గోదావరి ఖని వైపు ప్రదాన రహదారులన్నీ వెడల్పు చేసి ఒక ముఖ్య కేంద్రంగా రూపు దిద్దుతున్నామని,ఉత్తర తెలంగాణలో పెద్ద నగరాలైన వరంగల్,కరీం నగర్ వంటి పట్టణాలకు ధీటుగా రామగుండం నగరాన్ని తీర్చి దిద్దాలన్నదే తన ధ్యేయమని అన్నారు.నగరాన్ని విద్య,వైద్య,పారిశ్రామిక,పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడానికి ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రి,జిల్లా మంత్రి సహకారంతో రూ.వేలాదికోట్లనిధులు,ప్రాజెక్ట్లుమంజూరవుతున్నాయన్నారు.సింగరేణి,ఎన్ టి పి సి,ఆర్ ఎఫ్ సి ఎల్ తదితర పరిశ్రమల సి ఎస్ ఆర్ నిధులతోస్థానికంగాపలు అభివృద్ధి పనులు నిర్వచేస్తున్నామని,సుమారు రూ.16 వేల కోట్ల అంచనా వ్యయంతో విద్యుత్ ప్రాజెక్ట్ లు మంజూరు చేయించామని,తద్వారారామగుండంనగరంలోఉపాధి,ఉద్యోగావకాశాల ు పెరుగుతాయని,సుమారు రూ.150 కోట్లతో ప్రభుత్వ ఆసుపత్రి నిర్మిస్తున్నామని,క్యాత్ లాబ్ సదుపాయం రామగుండం లోనే అందుబాటులోకి తీసుకువస్తున్నామని,రూ.230 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేస్తున్నామని,సాంకేతిక కళాశాలలతో పాటు ఎయిర్ పోర్ట్ ఏర్పాటుకు కూడా ప్రయత్నం చేస్తున్నామని,ఈ రెండేళ్ల స్వల్ప కాలంలోనే నగరంలో ఇంత మార్పు పస్పుటంగా కనిపిస్తుంటే విమర్శలు చేయడం సరికాదన్నారు.ఈ కార్యక్రమాల్లో నగర పాలక సంస్థ ఎస్.ఇ గురువీర,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్,పి వి రామన్,సెక్రెటరీ ఉమా మహేశ్వర్ తో పాటు నాయకులు మనాలి రాజ్ ఠాకూర్,మహంకాళి స్వామి పాల్గొన్నారు.

## డిసిసి అధ్యక్షుడు మేడిపల్లి సత్యంను కలిసిన వెలిచాల



**కరీంనగర్ టౌన్, జనవరి 17( ప్రజాజ్యోతి):** డిసీసీ అధ్యక్షుడు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ను కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జిగా నియమితులైన వెలిచాల రాజేందర్రావు శనివారం కరీంనగర్లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ను రాజేందర్రావు శాలువాతో సత్కరించారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేద్దామని మేడిపల్లి సత్యం తెలిపారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా ముందుకు సాగుదామని పేర్కొన్నారు. రాజేందర్ రావ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలపడు తుందని మేడిపల్లి సత్యం చెప్పారు.

# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ కు పట్టం కట్టండి

**-కరీంనగర్ ను అత్యద్భుతంగా తీర్చిదిద్దుతాం-అవినీతిలో బి ఆర్ ఎస్ గిన్నిస్ బుక్ రికార్డు**

**-కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్**



**కరీంనగర్ టౌన్, జనవరి 17 (ప్రజాజ్యోతి):** కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలంతా పట్టం కట్టాలని తద్వారా కరీంనగర్ పట్టణాన్ని తెలంగాణ రాష్ట్రంలోనే అత్యద్భుతంగా తీర్చిదిద్దుతామని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. కరీంనగర్ పట్టణాన్ని గత బిఆర్ఎస్ పాలకులు భ్రష్టు పట్టించారని అవినీతిలో గిన్నిస్ బుక్ రికార్డు సృష్టించారని మండిపడ్డారు. కొత్తపల్లి లోని వెలిచాల ప్రజా కార్యాలయంలో శనివారం సాయంత్రం బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు వందలాదిమంది వెలిచాల రాజేందర్ రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. రేకుర్తికు చెందిన టిఆర్ఎస్ నాయకుడు అస్తపురం మారుతి ఆధ్వర్యంలో 200 మంది నాయకులు కార్యకర్త కార్యకర్తలు రాజేంద్ర రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ లో చేరారు. వారందరికీ రాజేందర్ రావు కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. దీంతోపాటు 12వ డివిజన్ కు చెందిన తెల్ల రమేష్ ఆధ్వర్యంలో 50 మంది కాంగ్రెస్ లో చేరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రాజేందర్రావు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ పాలకుల వల్ల కరీంనగర్ అన్ని రంగాల్లో భ్రష్టు పట్టిందని అవినీతిలో కేరాఫ్ అడ్రస్ గా కరీంనగర్ ను నిలిపారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీకి కార్పొరేషన్ ఎన్నికల్లో ప్రజలంతా పట్టం కట్టాలని అభివృద్ధి అంటే ఎలా ఉండాలో చేసి చూపిస్తామని స్పష్టం చేశారు. మా తండ్రి మాజీ ఎమ్మెల్యే జగపతిరావు కరీంనగర్ అభివృద్ధి దిక్సూచి అని వాడవాడలో ఎక్కడికి వెళ్లినా జగపతిరావు చేసిన అభివృద్ధిని ప్రజలంతా గుర్తు చేస్తున్నారని తెలిపారు. కరీంనగర్ నియోజకవర్గంలో జగపతిరావు కృషివల్లే ప్రతి అభివృద్ధి పని జరిగిందని రాజేందర్రావు పేర్కొన్నారు. నాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో 294 ఎమ్మెల్యేల్లో ఏ ఎమ్మెల్యే మా తండ్రి జగపతిరావు వలె అభివృద్ధి చేయలేదని అందుకు తనయుడుగా తాను ఆనంద పడుతున్నానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు ముఖ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బావుసాయిపేట గ్రామానికి ఆర్మీ ఉద్యోగం సాధించిన యువకునికి సర్పంచ్ ఆధ్వర్యంలో ఘన సన్మానం




**కొనరావుపేట: జనవరి.17(ప్రజాజ్యోతి):** కొనరావుపేట మండలం బావుసాయిపేట గ్రామానికి చెందిన పంబ నరసయ్య సత్తవ్వ,దంపతుల కుమారుడు పంబ పవన్,కు గత రెండు రోజుల క్రితం వెలువడిన ఫలితల్లో ఆర్మీకి సంబందించిన ఐటీబీపీ డిపార్ట్మెంట్లో ఉద్యోగం రావడం చాలా సంతోషకరం పంబ పవన్ ను పూలమాల వేసి ఘనంగా సన్మానం చేసిన గ్రామ సర్పంచ్ షేక్ యాస్మిన్ ఫిరోజ్ పాషా, పవన్ కష్టపడిన తీరును చూసి గ్రామంలోని ఉన్న యువకులు స్ఫూర్తిగా తీసుకొని యువత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని గ్రామంలో యువకులు చెడు మార్గాలను ఎంచుకోకుండా మంచి మార్గాన్ని ఎన్నుకొని గ్రామానికి ప్రభుత్వ ఉద్యోగాలకు కేంద్రంగా ఉండాలని యువతను ఆకాంక్షించారు.

# కాంగ్రెస్ లో కి మాజీ కార్పొరేటర్ సుదగొని మాధవి కృష్ణ గౌడ్



**కరీంనగర్ టౌన్, జనవరి 17 (ప్రజాజ్యోతి):** 19 వ డివిజన్ కు చెందిన బీఆర్ఎస్ మాజీ కార్పొరేటర్ సుధ గోని మాధవి కృష్ణ గౌడ్ శనివారం కాంగ్రెస్ లో చేరారు.వెలిచాల రాజేందర్ రావు కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా రాజేందర్ రావు మాట్లాడుతూ ఈరోజు పెద్ద ఎత్తిన వెలిచాల ప్రజా కార్యాలయంలో దాదాపు 500 మంది బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారని కరీంనగర్ కార్పొరేషన్ పై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడం ఖాయమని భీమా వ్యక్తం చేశారు. రోజురోజుకు కాంగ్రెస్ పార్టీ బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. వార్డుల్లో పర్యటించిన సందర్భంగా ప్రజల నుంచి అనూహ్య స్పందన వస్తున్నదని కాంగ్రెస్ వైపు ప్రజలంతా చూస్తున్నారని డివిజన్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ కార్పొరేటర్ సుధగోని మాధవి, కృష్ణ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరామని తెలిపారు. రాజేందర్ అన్న నేతృత్వంలో కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తామని వారు పేర్కొన్నారు. కార్పొరేషన్ ఎన్నికల్లో పార్టీ విజయానికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. టిఆర్ఎస్ బిజెపిని చిత్తూ చిత్తుగా ఓడిస్తామని పేర్కొన్నారు.

# రైతు,కార్మిక హక్కుల కోసం వీణవంకలో జీపు జాత

**వీణవంక, జనవరి 17, ( ప్రజాజ్యోతి ):**
కేంద్ర ప్రభుత్వ రైతు, కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 19న కలెక్టరేట్ వద్ద నిర్వహించనున్న ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిస్తూ జిల్లా వ్యాప్తంగా చేపట్టిన జీపు జాత శనివారం వీణవంక మండల కేంద్రానికి చేరుకుంది. ఈ సందర్భంగా మండల కన్వీనర్ సీఐటీయూ పిల్లి రవి యాదవ్ జాతకు స్వాగతం పలికారు.జాతను ఉద్దేశించి సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సుంకరి సంపత్ మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని, ఉపాధి హామీ చట్టాన్ని యథావిధిగా కొనసాగించాలని, వి బి జి రాంజీ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే విత్తన సవరణ బిల్లు, విద్యుత్తు సవరణ 2025 బిల్లులను కూడా ఉపసంహరించాలని కోరారు.ఈ నాలుగు ప్రధాన డిమాండ్లతో దేశవ్యాప్త ఆందోళన కార్యక్రమాలు కొనసాగుతున్నాయని, అందులో భాగంగానే కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా రెండు రోజుల పాటు జీపు జాత నిర్వహించి, కేంద్ర ప్రభుత్వ మోసాలను ప్రజల్లో చర్చకు తీసుకువస్తూ చైతన్యం కల్పిస్తున్నామని తెలిపారు. ఈనెల



19న అన్ని జిల్లాల కలెక్టరేట్ కార్యాలయాల వద్ద ధర్నా నిరసనలు చేపడుతున్నామని, ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలను వీడించి, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను నిలిపివేయాలని హెచ్చరించారు. లేనిపక్షంలో తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని సూచించారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ అనుబంధ సంఘాల నాయకులు మద్రి రవీందర్, మహంకాళి కొమరయ్య, తడిగొప్పల రాజయ్య, మంత్రి రవి, డి. వెంకటేష్, శంకర్, రమేష్ తదితర కార్మికులు పాల్గొన్నారు.

# ముస్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి

**ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**

**సుల్తానాబాద్ జనవరి 17 (ప్రజా జ్యోతి):**
రైతుల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం అహర్నిశలు పని చేస్తోందని పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని 1వ వార్డు సుగ్లాంపల్లి గ్రామంలో శనివారం ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు వేసి భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం లబ్ధిదారులకు ఇండ్ల ప్రొసీడింగ్స్ అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రుణమాఫీ, వడ్ల కటింగ్ లేకుండా ధాన్యం కొనుగోలు, రైతు భరోసా, సన్న వడ్లకు బోనస్, రైతు బీమా వంటి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. 1వ వార్డులో సుమారు రూ.2 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు.పెద్దపెల్లి జిల్లా కేంద్రంలో బస్సు డిపో ఏర్పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో సాధ్యమైందని, ఇది నియోజకవర్గ చరిత్రలో ఒక మైలురాయిగా నిలుస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అలాగే పత్తిపాక రిజర్వాయర్ సాధన కూడా త్వరలోనే నెరవేరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.గత పదేళ్ల పాటు పాలన సాగించిన మాజీ ఎమ్మెల్యే సుల్తానాబాద్ ప్రాంత అభివృద్ధిని పూర్తిగా నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ



కార్యక్రమాలను గమనించి రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే మరింత వేగంగా అభివృద్ధి చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్, మున్సిపల్ కమిషనర్ టి.రమేష్, హౌసింగ్ ఏఈ నవ్య, కాంగ్రెస్ నాయకులు శేఖర్, పన్నాల రాములు, ఉట్ల వరప్రసాద్ అబ్బయ్య గౌడ్, గాజుల రాజమల్లు, బిరుదు కృష్ణ, శ్రీగిరి శ్రీనివాస్, గణేష్, రాజు, మాజీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# జమ్మికుంట మున్సిపల్ కౌన్సిలర్ బరిలో గుల్లి అభిలాష

**22వ వార్డు అభివృద్ధియే లక్ష్యం గా మీ ముందుకు వస్తున్న -ఒక్క అవకాశం కల్పిస్తే అభివృద్ధి చేసి చూపిస్తా**



**జమ్మికుంట, జనవరి17 ( ప్రజాజ్యోతి ):**
జమ్మికుంట మున్సిపల్ ఎన్నికల్లో 22వ వార్డు నుండి కౌన్సిలర్ అభ్యర్థిగా అభివృద్ధియే లక్ష్యంగా మీముందుకు వస్తునని గుల్లి అభిలాష అన్నారు.వార్డు ప్రజలు ఆశీర్వదించి విద్యావంతురాలు నైన తనకు ప్రజా సమస్యలపైనా, వార్డు అభివృద్ధి విషయంలో పూర్తి అవగాహనా వున్నా బిడ్డగా వస్తున్నానని ఒక్క అవకాశం కల్పిస్తే జమ్మికుంట పట్టణంలోనే నెంబర్ వన్ వార్డుగా చేసి చూపిస్తనాని హామీ ఇచ్చారు.. 22 వార్డులో వర్షాకాలం వస్తే వార్డులో ఎదురయే సమస్యలకు పూర్తి శాశ్వత పరిస్కారాన్ని చేసి చూపిస్త నని, గత కొన్ని సంవత్సరాలుగా నిర్మాణం జరగకుండా వున్నా అంబేద్కర్ భవనాన్ని పూర్తి చేస్తానాని , సిటీకేబుల్ లైన్, నాయిని చెరువుకు పోయే కూడలిలో సెంట్రల్ లైటింగ్ తో కూడిన సర్కిల్ లను ఏర్పాటు చేస్తానని అన్నారు. వార్డులో డ్రైనేజ్ సమస్యలు, పారిశుధ్య సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు . కుల మతాలకు అతీతంగా ప్రజా సేవే లక్ష్యంగా బరిలో నిలిచి వార్డు ప్రజల ఆశీర్వాదంతో గెలిస్తే మీ ఇంటి బిడ్డగా ప్రతి కుటుంబానికి అండగా పని చేస్తానని అన్నారు.

# అభివృద్ధిపై బీజేపీ బీఆర్ఎస్ చర్చకు సిద్ధమా

**సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**



**కరీంనగర్ బ్యూరో, జనవరి 17( ప్రజాజ్యోతి):**
కరీంనగర్ లో బిజేపీ, బీఆర్ఎస్ చేసిన అభివృద్ధిపై చర్చకు సిద్ధమా అంటూ సుడాచైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి సవాల్ విసిరారు. ప్రజా కోర్టులో కరీంనగర్ కు ఎవరేం చేశారో చర్చించే దమ్ముందా అని ఆయన ప్రశ్నించారు. నగరంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూకేంద్ర మంత్రి బండి సంజయ్, మాజీ మంత్రి, స్థానిక బీఆర్ఎస్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ లు కరీంనగర్ కు పదేళ్లలో ఏం చేశారో చెప్పాలని సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. బండి సంజయ్ కిసోషల్ మీడియాలో పబ్లిసిటీ, మీడియాలో బ్రేకింగుల కోసం సంచలన వ్యాఖ్యలు తప్ప ఏమీ చేతకావడం లేదని అన్నారు. కరీంనగర్ లో ఎంపీగా రెండు సార్లు గెలిచి కేంద్రమంత్రి గా ఉండి ఏం చేశారో చెప్పాలని అన్నారు. కేంద్రంలో బిజేపీ అధికారంలో ఉందని, అదనంగా కరీంనగర్ కు తెచ్చింది, ఇచ్చింది ఏంటో చెప్పాలని అన్నారు. మోదీ మెచ్చుకున్నంత మాత్రాన కరీంనగర్ కు ఏం తెచ్చారని ప్రశ్నించారు. కరీంనగర్ స్మార్ట్ సిటీ పనులన్నీ నాసిరకంగా, పద్ధతి, ప్లాన్ లేకుండా చేశారని, ఐదు లక్షల జనాభాకు సరిపడా రోడ్లే లేవని, పెద్దరోడ్లను కుదించారని అన్నారు. పదేళ్లలో బిజేపీ, బీఆర్ఎస్ లు ప్రణాళికా బద్దంగా అభివృద్ధి చేయలేదని అన్నారు.కరీంనగర్ సుందరీకరణ పేరుతో ఉన్నదానికంటే పెంచి జంక్షన్లకు కోట్ల రూపాలు ఖర్చు పెట్టి ప్రజాధనం దుర్వినియోగం చేశారని అన్నారు. మున్సిపల్ లో 20 కోట్ల సాధారణ నిధులు, సుడా ద్వారా 20 కోట్లతో అంతర్గత రోడ్లు డ్రైనేజీలు నిర్మించామని తెలిపారు. బీఆర్ఎస్ కథ ముగిసిందని, మాటలతో నడిపించే బీజేపీ కథ కూడా ముగుస్తుందని అన్నారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పై కాంగ్రెస్ జెండా ఎగరేస్తామని తెలిపారు.నగర కాంగ్రెస్ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్ మాట్లాడుతూగత రెండేళ్లుగా ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని అన్నారు.రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో మెజారిటీ సీట్లు గెలిపించాలని కోరారు.ఈ సమావేశంలో అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్,ఎండి తాజ్,పిట్టల రవీందర్,కుర్ర పోచయ్య,మాసూమ్ ఖాన్,కిరణ్ రెడ్డి,ముల్కల యోన, బషీర్, భారీ,ఖలీల్, సుదర్శన్,తోట అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# పంచాయితీ సిబ్బందికి దుస్తువులు,సేఫ్టీ గ్లౌజులు అందజేత

**కోనరావుపేట:జనవరి.17(ప్రజా జ్యోతి):**
కోనరావుపేట మండలం భూక్యా రెడ్డి తండా గ్రామపంచాయతీ సిబ్బందికి, ఫారెస్ట్ వాచర్లకు సర్పంచ్ బానోత్ నరేష్ నాయక్ దుస్తువులు,సేఫ్టీ గ్లౌజులు అందజేశారు.సంక్రాంతి పండగ సందర్బంగా గ్రామంలో నిత్యం గ్రామ పరిశుభ్రత కోసం శ్రమించే గ్రామ సిబ్బందికి దుస్తులు ఇచ్చి,వాటితోపాటు వారి సెఫ్టీ కోసం పనిచేయగా వేసుకోవడానికి చేతులకు గ్లౌజు లు అందించారు.అదేవిధంగా గ్రామ అటవీ ప్రాంతంలో అడవిని సంరక్షించడానికి పని చేసే వాచర్లకు దుస్తువులు అందజేశారు. గ్రామ సిబ్బంది, వాచర్లు సర్పంచ్ నరేష్ నాయక్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లకావత్ రాజు, దేవేందర్, నారాయణ ,రవి ,బాల్కరాజు తదితరులు పాల్గొన్నారు



# ఎంఆర్పిఎస్ నాయకున్ని పరామర్శించిన బొల్లి స్వామి

**ధర్మారం,జనవరి17(ప్రజా జ్యోతి న్యూస్):**కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు బొల్లి స్వామి శనివారం రోజున జూలపల్లి మండల కేంద్రానికి చెందిన ఎమ్మార్పీఎస్ పెద్దపల్లి జిల్లా మాజీ ఉపాధ్యక్షులు నేరువట్ల రామస్వామి అనారోగ్యంతో హాస్పిటల్ లో చికిత్స పొంది తన స్వగ్రామానికి రాగా స్వామి వెళ్లి పరామర్శించారు. ఆయన వెంట అంబేద్కర్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులుచొప్పదండిమల్లేశం,అంబేద్కర్ సంఘం కొత్తురు గ్రామ శాఖ అధ్యక్షులు నెరువట్ల రాజయ్య ఉన్నారు.



# పత్తిపాకలో ప్రజాబాట కార్యక్రమం



**ధర్మారం,జనవరి17(ప్రజా జ్యోతి న్యూస్):**
క్షేత్రస్థాయిలో విద్యుత్ సమస్యల పరిష్కారం కొరకు విద్యుత్ అధికారులు ప్రజాబాట కార్యక్రమం నిర్వహిస్తున్నారు.ధర్మారం మండలం పత్తిపాక గ్రామంలో సర్పంచ్ మందాల శ్రావణి హరీష్ ఆధ్వర్యంలో విద్యుత్ అధికారులు గ్రామంలో పలు వార్డులలో తిరుగుతూ విద్యుత్తు సమస్యలు గుర్తించారు.ఈ సందర్భంగా గ్రామంలో 40నూతన విద్యుత్ స్తంభాలు,12 మిడిల్,డ్యామేజీ విద్యుత్ స్తంభాలు గుర్తించినట్లు సర్పంచ్ మందాల శ్రావణి హరీష్ తెలిపారు.విద్యుత్ అధికారులను గ్రామంలో విద్యుత్ సమస్యలను తొందరగా పరిష్కరించాలని సర్పంచ్ కోరారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ ఏడి విజయ్ గోపాల్ సింగ్,ఇన్చార్జి ఏఈ ప్రణయ్ కుమార్,సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ గణపతి,లైన్ మెన్ కొట్టే పవన్ కుమార్,ఏఎల్ఎం అజయ్,సిబ్బంది ఆంజనేయులు,గ్రామ కార్యదర్శి కిరణ్ కుమార్, వార్డు సభ్యులు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# 2ఇంక్లైన్ ను సందర్శించిన రామగుండం ఎమ్మెల్యే

**గోదావరిఖని , జనవరి 17(ప్రజా జ్యోతి):**
రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ ఆర్జీవన్ జీడికె 2ఇంక్లైన్ ను సందర్శించారు.శనివారం గనిని సందర్శించిన ఎమ్మెల్యే కార్మికులను కలుసుకొని వారిని పలకరించారు.సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం గని ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామగుండంలో రెండేళ్లలో జరిగిన అభివృద్ధిని కార్మికులకు వివరించారు.సింగరేణి హాస్పటల్ లో క్యాథలాప్ త్వరలోనే అమలు అయ్యేటట్లు చూస్తామని,మారు పేర్లు కూడా పరిష్కరించే దిశగా ప్రయత్నం చేస్తామని,సింగరేణి ఏరియా లో క్వార్టర్ మధ్యలో ఉన్న రోడ్లను వెడల్పు చేస్తున్నామని,స్థానిక సమ్మక్క,సారలమ్మ గద్దెల పునరుద్దిస్తున్నామని,అసెంబ్లీలో 27 సార్లు మాట్లాడిన ప్రతి సారి సింగరేణి సమస్యలను ప్రస్తావించామని గుర్తు చేశారు.అనంతరం క్యాంటీన్ లో ఉద్యోగుల తో అల్పాహారం చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్జీవన్ జనరల్ మేనేజర్ లలిత్ కుమార్,ఓ సి పి ప్రాజెక్ట్ ఆఫీసర్ డి.రమేష్,జీడికేటు ఇంక్లైన్ మేనేజర్ షేక్ అల్లావుద్దీన్,జాన్సన్,డి.రమేష్ బాబు,జాన్సన్సేఫ్టీఆఫీసర్దొంతవెంకటేశ్వర్లు,కోలామల్లేశ్,జి.కుమారసా్వమి,ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ వీరారెడ్డి పాల్గొన్నారు.




# లాటరీ ద్వారా మహిళా రిజర్వేషన్ వార్డులు ఖరారు

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజాజ్యోతి) , జనవరి 17:-**
లాటరీ పద్దతి ద్వారా జిల్లాలోని 3 మున్సిపాలిటీలు, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మహిళా రిజర్వేషన్ వార్డులు ఖరారు చేసినట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు మున్సిపల్ వార్డు / డివిజన్ రిజర్వేషన్ ఖరారు చేసే ప్రక్రియను శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మున్సిపల్ వార్డు, డివిజన్ లను రిజర్వేషన్ వారీగా కేటాయింపు ప్రక్రియ పారదర్శకంగా లాటరీ పద్ధతి ద్వారా పూర్తి చేయడం జరిగిందని అన్నారు. జిల్లాలోని 3 మున్సిపాలిటీలు, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న 124 వార్డులలో 50 శాతం మహిళలకు కేటాయిస్తున్నట్లు, వీటిని రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో డ్రా పద్ధతిలో ఖరారు చేశామని అన్నారు. పెద్దపల్లి, మంథని, సుల్తానాబాద్ మున్సిపాలిటీల వార్డు సంఖ్య లో మార్పులు లేకపోవడంతో గత ఎన్నికల మాదిరిగానే ఎస్సి, ఎస్టీ, బీసీ లకు సీట్లను రిజర్వు చేశామని , రామగుండం పరిధిలో వార్డుల సంఖ్య 50 నుంచి 60 కు పెరగడంతో ప్రభుత్వం మార్గదర్శకాల మేరకు 2011 జనాభా లెక్కల ప్రకారం ఎస్సి, ఎస్టీ సీట్లు, బీసి సీట్లను బీసీ డెడికేషన్ కమిషన్ నివేదిక ఆధారంగా కేటాయింపులు చేపట్టామని అన్నారు. పెద్దపల్లి, మంథని, సుల్తానాబాద్ మున్సిపాలిటీల పరిధిలో రోటేషన్ పద్దతిలో రిజర్వేషన్ వార్డుల కేటాయింపు ఉంటుందని, రామగుండం పరిధిలో వార్డుల సంఖ్య పెరిగినందున రిజర్వేషన్ సీట్లు పునరావృతం అయ్యే అవకాశం ఉండవచ్చని అన్నారు. ఎస్సీలకు రామగుండం లో 13, పెద్దపల్లిలో 4, మంథని లో 2, సుల్తానాబాద్ లో 2 , ఎస్టీ లకు రామగుండం లో 1, పెద్దపల్లిలో 1, మంథని లో 1, సుల్తానాబాద్ లో 1, బీసీలకు రామగుండం లో 16, పెద్దపల్లిలో 13, మంథని లో 3, సుల్తానాబాద్ లో 4 స్థానాలు రిజర్వ్ అయ్యాయని అన్నారు. అనంతరం రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో మున్సిపాలిటీలలో వార్డుల వారిగా కేటాయించిన రిజర్వేషన్ వివరాలను తెలుపుతూ లక్కీ డ్రా ద్వారా మహిళలకు వార్డుల కేటాయింపు చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీ, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ వనజ , మున్సిపల్ కమిషనర్లు,వెంకటేష్, రమేష్, మనోహర్ సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల హామీ అమలు చేసి తెలంగాణ ఆడబిడ్డలకు వెలుగులు నింపిన రేవంత్ రెడ్డి సర్కార్

**గృహజ్యోతి పథకం ప్రజా పాలనకు నిదర్శనం**




**ముస్తాబాద్, జనవరి 17( ప్రజా జ్యోతి ):**
ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు గృహజ్యోతి పథకాన్ని అమలు చేసి తెలంగాణ రాష్ట్రంలోని పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భారం లేకుండా జీరో విద్యుత్ బిల్లును అందిస్తూ తెలంగాణ ఆడబిడ్డలకు ఆసరాగా నిలిచిన రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా పాలన కాంగ్రెస్ ప్రభుత్వం దేశంలోనే ఒక ఆదర్శంగా నిలిచిందని నాయకులు పేర్కొన్నారు.ఇంటి అవసరాలకు విద్యుత్ వినియోగానికి అర్హులైన కుటుంబాలకు నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించడం ద్వారా “గృహజ్యోతి పథకం” ద్వారా లక్షలాది కుటుంబాల జీవితాల్లో వెలుగులు నింపిందని కొనియాడారు.ఈ పథకం అమలులో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా, ముస్తాబాద్ మండలం, పోతుగల్ గ్రామంలో గృహజ్యోతి లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున గ్రీటింగ్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పోతుగల్ గ్రామ సర్పంచ్ పెద్దిగారి యాదమ్మ శ్రీనివాస్, వార్డు సభ్యులు, విద్యుత్ శాఖ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ పెద్దిగారి యాదమ్మ మాట్లాడుతూ,పోతుగల్ గ్రామంలో గృహజ్యోతి పథకం కిందరైతుల పంపుసెట్లకు సుమారు 1200,గృహ అవసరాల కోసం 800 ఇండ్లకు,మొత్తంగా 2000 కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయని తెలిపారు.గృహజ్యోతి పథకం ప్రజా పాలనకు ప్రతీకగా నిలుస్తోందని, పేదలు మరియు మధ్యతరగతి కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించే ఈ బృహత్తర పథకాన్ని ప్రవేశపెట్టిన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి కి, ఉప ముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క కి, మంత్రి పొన్నం ప్రభాకర్ కి, ఆది శ్రీనివాస్ కి, డీసీసీ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ కి, సిరిసిల్ల నియోజకవర్గం ఇన్‌చార్జ్ కేకే మహేందర్ రెడ్డి కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.రాష్ట్రంలో విద్యుత్ రంగాన్ని మరింత బలోపేతం చేసి లబ్ధిదారులకు, రైతులకు నాణ్యమైన ఉచిత విద్యుత్ అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.గృహజ్యోతి పథకం కింద ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం?3,593 కోట్లను లబ్ధిదారుల తరఫున చెల్లించిందని తెలిపారు.రైతులకు నిరంతర విద్యుత్ సరఫరా భరోసా కల్పిస్తూ,2024 సంవత్సరంలో 97,893 కొత్త విద్యుత్ కనెక్షన్లు,2025 సంవత్సరంలో 1,00,267 కొత్త కనెక్షన్లుఇవ్వడం జరిగిందని గుర్తు చేశారుద. ఎస్ పి డి సి ఎల్ ఎన్ పి డి సి ఎల్ పరిధిలో ప్రతి నెలా సుమారు 52 లక్షల కుటుంబాలకు గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్ లభిస్తున్నదని వివరించారు.ఈ కార్యక్రమంలో ఎన్‌ఆర్‌ఐ సెల్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు తోట ధర్మేందర్, విద్యుత్ శాఖ లైన్ ఇన్‌స్పెక్టర్ జగదీష్, లైన్మెన్ శ్రీనివాస్, కారంగుల వెంకట్ రావు, అనిత, లాస్య, కంచం నరసింహులు, లబ్ధిదారులు, గ్రామ ప్రజలు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్మికులుకు, సిబ్బంది, నెల నెల వేతనాలు చెల్లించాలి

**వేములవాడ, జనవరి, 17: ప్రజాజ్యోతిః** గ్రామ పంచాయతీలలో పనిచేయుచున్న సిబ్బంది, కార్మికులు కు ఇప్పటి వరకు 2నెలల వేతనాలు ఇవ్వలేదని, వెంటనే వాటిని చెల్లించాలని,ఏ. ఐ. టి.యు.సి జిల్లా కార్యదర్శి కడారి. రాములు వేములవాడ అర్బన్ ఏం. పి. డి. ఓ, విజ్ఞప్తి చేశారు. రెండు నెలలు వేతనాలు ఇవ్వకపోవడముతో, పంచాయతీ కార్మికులు,




సిబ్బంది, పండుగ పూట పస్తులు ఉండవలిచి, వచ్చింది అని రాములు ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్క నెల క్రితం ఇచ్చిన చెక్కులు బ్యాంకులో ఆగిపోయాయని అని ఏం. పి. డి. ఓ. చెప్పారు. వెంటనే వారికి వేతనాలు చెల్లించాలి. ప్రతి నెల అయిదు తేది లోపల ఇవ్వాలి అని కోరారు.

# తెలుగు భాష ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటిన సాహితీ సమరాంగణ సార్వభౌముడు కృష్ణదేవరాయలు

**వేములవాడ, జనవరి, 17: ప్రజాజ్యోతిః** దేశ భాషలందు తెలుగు లెస్స అంటూ తెలుగు భాష, జాతి వైభవాన్ని ప్రపంచం నలుమూలలా చాటి చెప్పిన విజయనగర సామ్రాజ్య వీరుడు ,అఖండ భారత మహా చక్రవర్తి శ్రీకృష్ణదేవరాయలు 555వ, జయంతి సందర్భంగా ప్రాథమిక పాఠశాల న్యూ అర్బన్ కాలనీ వేములవాడలో శ్రీకృష్ణదేవరాయలు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈసందర్భంగాప్రధానోపాధ్యాయుడువిక్కుర్తి. లక్ష్మీనారాయణమాట్లాడుతూ"శ్రీకృష్ణదేవరాయలుపాలనలోవిజయనగరసామ్రాజ్యం అత్యున్నత స్థితికి చేరుకున్నదని, కృష్ణరాయలను తెలుగుమరియు కన్నడ ప్రజలు భారతదేశాన్ని పాలించిన గొప్ప చక్రవర్తులలోఒకడిగాఅభిమానిస్తారని,సాహిత్యమునఈయనఆంధ్రభోజుడుగామరియుకన్నడరాజ్యరమారమణగాకీర్తించబడినాడని ఈయ పాలనను గురించిన సమాచారంపోర్చుగీసుసందర్శకులు డొమింగో పేస్, న్యూనిజ్ రచనలవలనతెలియజేయుచున్నదని, శ్రీకృష్ణదేవరాయలు సింహాసనం అధిష్టించడానికి ప్రధానమంత్రి తిమ్మరుసు చాలా దోహదపడినాడని, కృష్ణరాయలు తిమ్మరుసును పితృసమానునిగాభావించి,అప్పాజీ'అనిపిలిచేవాడని,రాయలుఅతనిఇరవైసంవత్సరాల వయసులో 1509 ఫిబ్రవరి 4న విజయనగర సింహాసనాన్ని అధిష్టించాడని, రాయలు పట్టాభిషేకానికి అడ్డు రానున్న అచ్యుత రాయలనూ, వీర నరసింహ రాయలనూ, వారి అనుచరులనూ తిమ్మరుసు సుదూరంలో ఉన్న దుర్గములలో బంధించాడని, రాయలు విజయనగరాధీశు లందరిలోకి చాలా గొప్పవాడని, గొప్ప రాజనీతిజ్ఞుడు, సైనికాధికారి, భుజబల సంపన్నుడు, ఆర్థికవేత్త, మత సహనము కలవాడు, వ్యూహ నిపుణుడు, పట్టిన పట్టు విడవనివాడు, కవి పోషకుడు, రాజ్య నిర్మాత మొదలగు సుగుణాలు కలవాడని, రాయలు దక్షిణ భారతదేశం మొత్తం ను ఆక్రమించాడని, రాయలు 1529 అక్టోబర్ 17న మరణించినట్టు 2021 ఫిబ్రవరిలో కర్ణాటకలోని తుముకూరు వద్ద బయల్పడిన శాసనం ద్వారా తెలుస్తుందని, శ్రీకృష్ణదేవరాయలు స్వయంగా కవి పండితుడు కూడా కావడంతో అతనికి సాహితీ సమరాంగణ సార్వభౌముడు అనే బిరుదు ఉందని, రాయలు స్వయంగా సంస్కృతంలో జాంబవతీ కళ్యాణము, మదాలసా చరితము,సత్య వధూప్రీణనము, సకల కథాసార సంగ్రహము, జ్ఞాన




చింతామణి, రస మంజరి తదితర గ్రంథములు, తెలుగులో అముక్తమాల్యద లేక గోదాదేవి కథ అనే గ్రంథాన్ని రచించాడని,తెలగుదేల యన్న దేశంబు తెలుగేను వల్లభుండ తెలుగొకండ ఎల్ల నృపులు గొలువ ఎరుగనే బాసాడి దేశ భాషలందు తెలుగు లెస్స అన్న పలుకులు రాయలు రాసినవేనని, రాయలు ఆస్థానానికి భువన విజయం అనే పేరు ఉండేదని, భువన విజయంలో అల్లసాని పెద్దన, నంది తిమ్మన, ధూర్జటి, మాదయ్య గారి మల్లన్న (కందుకూరి రుద్రకవి), అయ్యలరాజు రామభద్రుడు, పింగళి సూరన, రామరాజభూషణుడు ( భట్టుమూర్తి), తెనాలి రామకృష్ణుడు అనే ఎనిమిది మంది కవులు అష్టదిగ్గజములుగా ప్రఖ్యాతి పొందారని, శ్రీకృష్ణదేవరాయలు తక్కిన విజయనగర రాజుల లాగే వైష్ణవుడు కానీ పరమత సహనశీలుడని, అనేక వైష్ణవ దేవాలయాలతో పాటు శివాలయాలను నిర్మించాడని, అంతేగాక ధూర్జటి, నంది తిమ్మన వంటి పరమ శైవులకు కూడా తన ఆస్థానంలో స్థానం కల్పించాడని, అనేక దానధర్మాలు చేశాడని, తిరుమల శ్రీనివాసులకు పరమ భక్తుడిగా సుమారుగా ఏడు పర్యాయములు ఆ దేవదేవుని దర్శించి అనేక దానధర్మాలు చేశాడని, రాయలు తన కుమారునికి తిరుమల దేవరాయలు అని, కుమార్తెకు తిరుమలాంబ అని పేర్లు పెట్టుకున్నాడని" పేర్కొన్నారు. ఉపాధ్యాయులు దుర్శేటి లక్ష్మీనారాయణ, దాసరి సుజాత, అంగన్వాడి ఉపాధ్యాయురాలు లిక్కిడి మంజుల మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# హుజురాబాద్ లో యువజన కాంగ్రెస్ రివ్యూ మీటింగ్


## కష్టపడ్డవారికి అవకాశాలు అవే వస్తాయి-పట్టణంలో కోలాహలంగా యువజన కాంగ్రెస్ రివ్యూ మీటింగ్

**జమ్మికుంట,జనవరి17( ప్రజాజ్యోతి ):** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని వర్గాలకు సరైన అవకాశాలు లభిస్తున్నాయని,యూత్ కాంగ్రెస్ లో గతంలో పని చేసినవాళ్లు మంచి పదవుల్లోకి వెళ్లారనిట్ హుజురాబాద్ లో కూడా కాంగ్రెస్ పార్టీకి కష్టపడి పని చేస్తే పదవులు వాటంతట అవే వస్తాయని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. శనివారం రోజున హుజురాబాద్ పట్టణంలోని సిటీ సెంట్రల్ హాల్ లో హుజురాబాద్ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు చల్లూరి రాహుల్ అధ్యక్షతన జరిగిన రివ్యూ మీటింగ్ కి రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జెక్కిడి శివచరణ్ రెడ్డి,హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ



నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బైక్ ర్యాలీతో ఘన స్వాగతం పలికారు అనంతరం పట్టణంలోని రాజీవ్ గాంధీ,అంబేద్కర్ విగ్రహానికిపూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి యువజన కాంగ్రెస్ కీలక పాత్ర పోషిస్తుందని,హుజురాబాద్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇంచార్జ్ రోషిణి,ఉపాధ్యక్షుడు థామస్,జిల్లా ఇంచార్జి జవహర్,జిల్లా అధ్యక్షుడు ముత్యం శంకర్,5 మండలాల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీలోకి చేరికలు



**కరీంనగర్ టౌన్, జనవరి 17( ప్రజాజ్యోతి):** కరీంనగర్ నగరంలోని 42వ డివిజన్ కు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త గండ్ర రఘునాథరావు శనివారం రోజున బిఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నగర శాఖ అధ్యక్షులు చల్ల హరిశంకర్, మాజీ కార్పొరేటర్లు వంగపల్లి రాజేందర్ రావు , బోనాల శ్రీకాంత్, గందె మహేష్, దిండిగాల మహేష్, ఎడ్ల అశోక్, వాల రమణారావు, నాంపల్లి శ్రీనివాస్, నాయకులు సుంకిశాల సంపత్ రావు, జువ్వాడి రాజేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# కనగర్తి క్రాస్ రోడ్డు మురుగు నీటి కలువ తొలగింపు

**కోనరావుపేట:జనవరి. 17(ప్రజాజ్యోతి):**కొనరావుపేట మండలం పల్లిమక్త గ్రామ శివారు లోని కనగర్తి క్రాస్ రోడ్డు వద్ద ఉన్న మురుగు నీటి కలువ కారణంగా ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుండగా దుర్వాసనతో పాటు రహదారిపై మురుగునీరు నిల్వ ఉండడంతో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారని ఈ సమస్యను గుర్తించిన పల్లిమక్త గ్రామపంచాయతీ పాలకవర్గం మురుగు నీటి కాలువను తొలగించి పైప్ లైన్ వేసి ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా చేశారు స్థానికులు ఈ చర్యపై సంతృప్తి వ్యక్తం చేస్తూ గ్రామ సర్పంచ్ జిన్న అనుష అనిల్ కుమార్ ఉప సర్పంచ్ వాసంపెల్లి శ్రీనివాస్ లకు కృతజ్ఞతలు తెలిపారు






# ప్రజాబాట కార్యక్రమంలో విద్యుత్ అధికారులు

**ధర్మారం,జనవరి17(ప్రజా జ్యోతి న్యూస్):** విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో రామయ్య పల్లె గ్రామంలో విద్యుత్ అధికారులు గ్రామ సర్పంచ్ మూల మంగ మల్లేశంతో కలిసి ప్రజాబాట కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని పలు వార్డుల్లో సమస్యలను పర్యవేక్షించి నూతన విద్యుత్ స్తంభాలు,లూజ్ వైర్లను గుర్తించారు. సమస్యలను పరిష్కరిస్తామని ఏఈ మహిపాల్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ భూత గడ్డ గట్టమ్మ,వార్డు సభ్యులు మూల బాలయ్య,ముక్కెర సుజాత రవి,ఏగుర్ర శ్రీకాంత్,మార్క గాయత్రి సత్తయ్య,అమరగాని ఐలయ్య లక్ష్మి,కొమ్మ మధుకర్ ఉయ్యాల శ్రీనివాస్, ఏఎల్ఎం గురువయ్య,హైమద్ పాషా, శ్రీనివాస్ గౌడ్,గ్రామపంచాయతీ సిబ్బంది,విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



# ఘనంగా సంక్రాంతి క్రీడా సంబరాలు

## క్రీడాకారులకు బహుమతులు



**కోనరావుపేట: జనవరి.17(ప్రజా జ్యోతి):**
సంక్రాంతి పండుగను పురస్కరించుకొని కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో సర్పంచ్ మిర్యాల్ కార్ బాలాజీ, పాలకవర్గం ఆధ్వర్యంలో క్రికెట్, వాలీబాల్ పోటీలను నిర్వహించారు. మూడు రోజుల పాటు సాగిన ఈ పోటీలు యువకులు క్రీడాకారులు పాల్గొని తమ క్రీడా స్ఫూర్తిని చాటుకున్నారు.విజేతలుగా నిలిచిన జట్లకు జ్ఞాపికాలతో పాటు నగదు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ బాలాజీ, మాట్లాడుతూ... యువకులు చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తూ గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. క్రీడల్లో రాష్ట్ర జాతీయ స్థాయిలో రాణించే క్రీడాకారులకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శ్రీనివాస్, స్పాన్సర్లు బోనాల రాము, పొన్నం రఘు,మిర్యాల్కర్ హరీష్,పొట్ల సురేష్ క్రీడాకారులు,నాయకులు ఏఎంసీ డైరెక్టర్ వెంకన్న,తాళ్లపల్లి శ్రీకాంత్,దిలీప్, సత్తయ్య ,సురేష్,తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ లు ఉప సర్పంచ్ వార్డు సభ్యులకు ఘన సత్కారం



**కాల్వ శ్రీరాంపూర్ జనవరి 17 (ప్రజా జ్యోతి):**
కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని. కేజీఎన్ ఫంక్షన్ హాల్లో. ముస్లింల ఆధ్వర్యంలో శనివారం రోజున. సమావేశాన్ని ఏర్పాటు చేసి. నూతనంగా ఎంపికైన సర్పంచులు ఉపసర్పంచులు వార్డు సభ్యుల కు ఘనంగా సత్కరించారు. అనంతరం. సంసిక్త భోజనం ఏర్పాటు.చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్ద గోరెమియా తో పాటు వివిధ గ్రామాల సర్పంచ్. ఉప సర్పంచ్ .వార్డు సభ్యులు. ముస్లిం సోదరులు. తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ క్యాలెండర్ ఆవిష్కరణ

**ఎన్టిపిసి, (ప్రజా జ్యోతి) జనవరి 17:** బతుకమ్మ టీవీ ఛానల్ 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను గోదావరిఖని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ శుక్రవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి వార్తల రూపంలో ప్రజల ముందుకు తీసుకువెళ్లడంలో బతుకమ్మ టీవీ ఛానల్ ముందువరుసలో నిలుస్తోందని ప్రశంసించారు. ప్రజల గొంతుకగా పనిచేస్తున్న ఈ ఛానల్ మరింత ప్రగతి సాధించాలని ఆకాంక్షించారు.బతుకమ్మ టీవీ ఛానల్ యాజమాన్యానికి, రిపోర్టర్లకు నూతన సంవత్సరంతో పాటు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రిపోర్టర్ కంది నాగరాజు, మాజీ కార్పొరేటర్ కొలిపాక సుజాత, శ్రీలత, గీత, బొల్లం మధు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బొంతల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



# జమ్మికుంట మున్సిపల్ వార్డు కౌన్సిలర్ రేసులో కండెం వంశీకృష్ణ

**-ప్రజా సేవ చేయడానికి వస్తున్న జర్నలిస్ట్**

**-ఒక్క అవకాశం ఇచ్చి గెలిపించండి..23వ వార్డు అభివృద్ధి చేసి చూపిస్తా**



**జమ్మికుంట, జనవరి17 ( ప్రజాజ్యోతి ):** జమ్మికుంట మున్సిపల్ 23వ వార్డు నుండి స్వతంత్ర అభ్యర్థిగా కండెం వంశీకృష్ణ కౌన్సిలర్ గా వస్తునని వార్డు ప్రజలు ఆశీర్వదించి అవకాశం కల్పిస్తే వార్డు రూపురేఖలు మార్చి అభివృద్ధి చేస్తానని కండెం వంశీ తెలిపారు. పట్టణ అభివృద్ధిలో భాగంగా కుల మతాలకు అతీతంగా పార్టీలకు అతీతంగా స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిచి ప్రజల ఆశీర్వాదంతో గెలిస్తే నిస్వార్ధంగా సేవ చేస్తూ నాయకుడిగా కాకుండా సేవకుడి గా పని చేస్తానని వంశీ తెలిపారు. ఒక జర్నలిస్టుగా ప్రజా సమస్యలపై అవగాహన ఉందని 23వ వార్డు ప్రజలు ఆశీర్వదిస్తే తప్పకుండా విజయం సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు. పైసలకు ప్రలోభాలకు లొంగకుండా నాయకుడిగా సేవకుడిగా ప్రజలకు అందుబాటులో ఉంటానని ప్రజాసేవ చేయడంలోనే పూర్తి సమయం కేటాయిస్తానని ఈ సందర్భంగా తెలిపారు..

# తాగునీటి సమస్య పరిష్కారానికి యుద్ధ ప్రాతిపాదికన చర్యలు

## పలు వార్డులో తిరిగి సమస్యలను అడిగి తెలుసుకున్న సర్పంచ్ కొంకట మౌనిక



**చిగురుమామిడి: (ప్రజా జ్యోతి):**
త్రాగునీటి సమస్య పరిష్కారానికి యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుంటామని,గ్రామంలో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సర్పంచ్ కొంకట మౌనిక చక్రధారి ప్రజలకు సూచించారు.శనివారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి గ్రామంలోని 10,11,12వ వార్డులో ఆయా వార్డు మెంబర్లతో కలిసి పర్యటించారు.ఈ సందర్భంగా వారి దృష్టికి త్రాగునీటి సమస్యతోపాటు సిసి రోడ్లు,డ్రైనేజీలు నిర్మించాలని ఆ వార్డు ప్రజలు వారికి విన్నవించారు.గంగిరెడ్డుల కాలనీలో గత కొన్నాళ్లుగా త్రాగునీటి సమస్యతో చాలా ఇబ్బందులు పడుతున్నామని, తమను పట్టించుకునే వారే లేకుండా పోయారని గంట రాజయ్య,గంట కొమురయ్య, నర్రావుల వెంకటేష్,పెద్ద బత్తుల బుచ్చయ్య,గట్టవ్వ,పెద్దబత్తుల ఎల్లవ్వ,ప్రవళికలు గ్రామసర్పంచ్ కొంకట మౌనిక ముందు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.త్రాగునీరు లేకపోవడంతో బోరింగుల వద్ద క్యూ కట్టాల్సిన పరిస్థితి నెలకొందని చెప్పారు.వారి తాగునీటి సమస్యను పరిష్కరించేలా తగు చర్యలు చేపట్టాలని గ్రామపంచాయతీ కార్యదర్శి నాగరాజును ఆదేశించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ కాసర్ల హరీష్, వార్డు సభ్యులు బడుకోలు దేవేందర్ రెడ్డి,అందె సంపత్, కొంకట బిక్షపతి,తదితరులు ఉన్నారు.

# "అరైవ్ అలైవ్‌తో రోడ్డు భద్రతపై విద్యార్థుల్లో చైతన్యం

**పాఠశాలలు-కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు**

**వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు నిర్వహణ**




**ఎన్టిపిసి (ప్రజా జ్యోతి) జనవరి 17 :**
తెలంగాణ రాష్ట్ర గౌరవ డీజీపీ ఆదేశాల మేరకు పోలీస్ శాఖ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన Arrive Alive (సురక్షిత ప్రయాణం -- క్షేమంగా గమ్యానికి) అవగాహన కార్యక్రమంలో భాగంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో విస్తృత చర్యలు చేపట్టినట్లు పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల వ్యాప్తంగా పాఠశాలలు, కళాశాలలు, విద్యాసంస్థల్లో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని విద్యాసంస్థల్లో విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పిస్తూ వ్యాసరచన, ముగ్గుల, పెయింటింగ్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో రోడ్డు భద్రత పట్ల బాధ్యతాయుతమైన దృక్పథం ఏర్పడేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ, దేశంలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువ శాతం మానవ తప్పిదాల వల్లనే సంభవిస్తున్నాయని తెలిపారు. చిన్న వయసు నుంచే రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కలిగి ఉండటం అత్యంత అవసరమని పేర్కొన్నారు. హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగం, వేగ నియంత్రణ, ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించడం ద్వారా అనేక ప్రాణాలను కాపాడవచ్చని అన్నారు.విద్యార్థులు ఈ అవగాహనను తమ కుటుంబ సభ్యులు, సమాజంలోనూ పంచుకోవాలని సూచించారు. భవిష్యత్ పౌరులైన విద్యార్థులు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటిస్తూ సురక్షిత ప్రయాణానికి ఆదర్శంగా నిలవాలని తెలిపారు. "ూతీతీఱజవ చాశ్రీఱజవ" కార్యక్రమం లక్ష్యం ఒక్కటే -- ప్రతి వ్యక్తి క్షేమంగా గమ్యానికి చేరుకోవడం అని పోలీస్ కమిషనర్ స్పష్టం చేశారు.రోడ్డు ప్రమాదాల నివారణలో విద్యార్థుల పాత్ర కీలకమని, ఇటువంటి అవగాహన కార్యక్రమాలు భవిష్యత్‌లో మరింత విస్తృతంగా కొనసాగిస్తామని రామగుండం పోలీస్ కమిషనరేట్ అధికారులు తెలిపారు.



# గంగాధరలో "అరైవ్ అలైమ రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమం



**గంగాధర జనవరి 17:(ప్రజా జ్యోతి):** గంగాధర గ్రామంలో రోడ్ సేఫ్టీపై ప్రజలకు అవగాహన కల్పించే ఉద్దేశంతో స్థానిక ఎస్సై వంశీకృష్ణ "అరైవ్ అలైమ రోడ్డు భద్రత కార్యక్రమన్నీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సబ్ ఇన్‌స్పెక్టర్ వంశీ కృష్ణ మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాలు అధికంగా జరగడానికి ప్రధాన కారణం ట్రాఫిక్ నిబంధనలను పాటించకపోవడమేనని తెలిపారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాల్సిన బాధ్యత ఉందని అన్నారు. ద్విచక్ర వాహనాలు నడిపే వారు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, నాలుగు చక్రాల వాహనదారులు సీట్‌బెల్ట్ వినియోగించాలని సూచించారు. ఇవి ప్రమాదాల సమయంలో ప్రాణాలను కాపాడే ముఖ్యమైన రక్షణ చర్యలని వివరించారు. మద్యం సేవించి వాహనం నడపడం వల్ల తీవ్ర ప్రాణ నష్టం సంభవించే అవకాశాలు ఉన్నాయని హెచ్చరించారు. ఆధిక వేగంతో వాహనాలు నడపకుండా వేగ నియంత్రణ పాటించాలని, వాహనం నడుపుతున్న సమయంలో మొబైల్ ఫోన్ వినియోగించకూడదని తెలిపారు. ట్రాఫిక్ సిగ్నల్స్‌ను గౌరవిస్తూ వాహనాలు నడపడం ప్రతి పౌరుని కర్తవ్యమని అన్నారు.
ఈ "అరైవ్ అలైమ కార్యక్రమం ద్వారా రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన పెంచి, రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే ప్రధాన లక్ష్యమని సబ్ ఇన్‌స్పెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, యువకులు , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్నికల హామీ నిలబెట్టుకున్న సర్పంచ్ పొన్నం సునీత అనిల్‌గౌడ్

### కృతజ్ఞత తెలుపుతున్న గ్రామస్తులు




**తిమ్మాపూర్ జనవరి 17 ( ప్రజాజ్యోతి ):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి గ్రామ పంచాయతీ అనుబంధ పొగాకులపల్లి గ్రామ ప్రజలు ఏళ్లుగా మంచినీళ్ల కోసం పడుతున్న ఇబ్బందులు ఎట్టకేలకు పరిష్కారమయ్యాయి. నిత్యం పబ్లిక్ నల్లా వద్ద ఎదురు చూసే సమస్య తీర్చారు కొత్త సర్పంచ్ పొన్నం సునీత అనిల్‌గౌడ్. ఎన్నికల సమయంలో తమను గెలిపిస్తే పొగాకులపల్లికి నిత్యం తాగునీరు సరఫరా చేస్తానని హామీ ఇచ్చారు. ఎన్నికల సమయంలో చేసిన వాగ్దానాన్ని నెరవేర్చి గ్రామస్తుల అభినందనలు అందుకుంటున్నారు. మూడు రోజులుగా పనులు చేపట్టిన సర్పంచ్ శనివారం నాటికి పూర్తి చేశారు. గ్రామంలోని మంచి నీటి బావి నుంచి ఇంటింటికీ నీటిని విడుదల చేశారు. ప్రజల్లో సంతోషం ఇంటింటికీ తాగునీరు రావడంతో పొగాకులపల్లి ప్రజల మోములో సంతోషం వెల్లివిరుస్తోంది. సునీత అనిల్ గౌడ్ నాయకత్వం గ్రామ పాలనలో మార్గదర్శకం. ఎన్నికల వాగ్దానాలను కేవలం మాటలుగానే కాకుండా, త్వరగా అమలు చేయడం అసాధారణం. మంచినీటి పైప్‌లైన్‌కు తాగునీటి మోటార్ నుంచి కనెక్షన్ ఇచ్చి.. నిత్యం ఇంటింటికీ తాగునీరు సరఫరా అయ్యేలా చేశారు. గ్రామీణ ప్రజల జీవనంలో మార్పు. పొగాకులపల్లి ప్రజలు ఇక తాగునీటి కోసం ఎదురు చూసే తిప్పలు తప్పాయి. గతంలో గ్రామంలో నాలుగు పబ్లిక్ నల్లాలు మాత్రమే ఉండేవి. ఈ నల్లాలకు ఎప్పుడు నీళ్లు వస్తాయో అని ఎదురు చూసేవారు. లేదంటే మినరల్ వాటర్ కొనుకోవాల్సిన పరిస్థితి. సమస్య తీవ్రతను గుర్తించిన సర్పంచ్ సునీత అనిల్‌గౌడ్. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు మొదటి ప్రాధాన్యతగా నిత్యం మంచినీటి సరఫరాకు చర్యలు చేపట్టారు. దీంతో సర్పంచ్ సునీత--అనిల్‌గౌడ్‌తోపాటు, ఉప సర్పంచ్, పంచాయతీ పాలకవర్గ సభ్యులకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, బూడిద కిషోర్, పంచాయతీ కార్యదర్శి ఎండీ అమీర్, వార్డు సభ్యులు బొజ్జ శ్రీనివాస్, సుధగోని పరశురాములు, పోతుగంటి రమేష్, మాజీ సర్పంచ్ గడ్డం శ్రీనివాస్ రెడ్డి, నాయకులు సుదవోని శ్రవణ్, దుర్గం జంపయ్య, దరిపెల్లి రమేష్, కొల్లిపాక రాజమౌళి, ఉప్పుల శ్రీనివాస్, నిమ్మనగట్టు లక్ష్మయ్య, ముంజం రమేష్, రాధారపు శ్రీనివాస్, జంగ శివ,కటుకూరి రాజయ్య, బొంతల కనకయ్య, బూడిద అనిల్, బొంతల అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# కథా నైపుణ్యం విజయానికి సోపానం

### తేజస్వి బండారి 'ది ఆల్ఫా స్టోరీటెల్లర్ణ పుస్తకావిష్కరణ

### పుస్తకాన్ని ఆవిష్కరించిన జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్




**ఎన్టిపిసి (ప్రజా జ్యోతి) జనవరి 17 :** మారుతున్న కాలానికి అనుగుణంగా భావ వ్యక్తీకరణ నైపుణ్యాలను పెంపొందించుకోవడం ప్రతి ఒక్కరికీ అవసరమని జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్ అన్నారు. రచయిత్రి తేజస్వి బండారి రాసిన 'ది ఆల్ఫా స్టోరీటెల్లర్ణ పుస్తకాన్ని ఆయన హైదరాబాద్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే కేవలం జ్ఞానం ఉంటే సరిపోదని, ఆ జ్ఞానాన్ని ఇతరులకు అర్థమయ్యేలా, ప్రభావవంతంగా వివరించే 'కథా నైపుణ్యం' (క్‌శీతీవ్‌వశ్రీశ్రీఱఅస్త్ర) ఎంతో కీలకమని అభిప్రాయపడ్డారు. క్లిష్టమైన విషయాలను కూడా సరళంగా చెప్పే మెళకువలను ఈ పుస్తకంలో వివరించడం అభినందనీయమన్నారు. రచయిత్రి మాటల్లో.. రచయిత్రి తేజస్వి బండారి మాట్లాడుతూ.. విద్యార్థులు, ఉద్యోగులు, నాయకులు తమ రంగాల్లో రాణించేందుకు అవసరమైన రైటింగ్ మరియు స్పీకింగ్ కోడ్స్‌ను ఇందులో పొందుపరిచినట్లు తెలిపారు. కథలు చెప్పడం అనేది ఒక కళ మాత్రమే కాదు, అది ఒక శక్తివంతమైన కమ్యూనికేషన్ సాధనమని ఆమె వివరించారు. **పుస్తక ప్రత్యేకతలు:** రాత, ప్రసంగ కళలో రాణించడానికి అవసరమైన ఆచరణాత్మక చిట్కాలు. ఆలోచనలను ప్రభావవంతంగా మార్చే 'ట్రాన్స్‌ఫర్మేషన్ కోడ్ణ. విద్యార్థులు, వృత్తినిపుణులకు కెరీర్ పరంగా దిశానిర్దేశం చేసే అంశాలు. ప్రత్యేక రాయితీ: పుస్తక ప్రచారంలో భాగంగా పాఠకులకు 20% రాయితీ కల్పిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ࠎఅటటఎదీవవం వెబ్‌సైట్ ద్వారా పుస్తకాన్ని ఆర్డర్ చేసే సమయంలో 'న్యూరోచీణఔదీఖీ26' అనే కూపన్ కోడ్‌ను వాడి లేదా పుస్తక పోస్టర్‌పై ఉన్న క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి ఈ ఆఫర్‌ను పొందవచ్చని సూచించారు.

# ప్రతీ బూత్ ను పటిష్టం చేయండి

### జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు కళ్లెం వాసుదేవారెడ్డి




**తిమ్మాపూర్ జనవరి 17 (ప్రజాజ్యోతి):** ప్రతీ బూత్ ను పటిష్టపర్చేలా బీజేపీ కార్యకర్తలు పనిచేయాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు కళ్లెం వాసుదేవారెడ్డి సూచించారు. బూత్ నిర్మాన్ అభియాన్ కార్యక్రమం సందర్భంగా శనివారం కొత్తపల్లి లో మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరా చారి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా హాజరైన వాసుదేవరెడ్డి మాట్లాడుతూ జాతీయ పార్టీ ఇచ్చిన సూచనల మేరకు ప్రతీ బూత్ లో 12 మందితో కమిటీ ని ఏర్పర్చే విదంగా ప్రణాళిక చేసుకోవాలని పేర్కొన్నారు. బిఎల్ఏ 2 ను తప్పకుండా నియమించాలని తెలిపారు. ఇప్పటికే కమిటీ నియామకమైనట్లయితే అట్టి కమిటీ ని పునఃపరిశీలన చేయాలని అధ్యక్షులతో పేర్కొన్నారు. ప్రతీ బూత్ లో 6 కార్యక్రమాలను తప్పకుండా నిర్వహించాలని తెలిపారు. ఈ నెల 20 నుండి 25 వరకు బూత్ నిర్మాన్ అభియాన్ ను పూర్తి చేయాలని కోరారు. జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కల తిరుపతి రెడ్డి,ఉప సర్పంచ్ అందె శేఖర్, బిజేవైఎం అధ్యక్షులు గడ్డం అరుణ్, ఓబీసి మోర్చా జిల్లా కార్యదర్శి ఎర్రోజు లక్ష్మణ్, కిసాన్ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి వేల్పుల రవీందర్ యాదవ్, మండల కార్యదర్శి పడాల శ్రీనివాస్,కోశాధికారి పిస్క క్రిష్ణకిషోర్,కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్సులు బుర్ర శ్రీనివాస్ గౌడ్, కానుగంటి మధుకర్ రెడ్డి,దళిత మోర్చా ఉపాధ్యక్షులు ఉప్పులేటి జీవన్,జంగ సునీల్ రెడ్డి, బూత్ అధ్యక్షులు రామిడి మహేందర్ రెడ్డి, సతీష్,కామెర వెంకటేష్, మహేష్,ప్రవీణ్, సుగుణాకర్, శ్రీనివాస్, మల్లేశం,తదితరులు పాల్గొన్నారు.

# డి,డి,ఎన్ రాష్ట్ర అధ్యక్షునిపై నిరాధార ఆరోపణలు చేస్తే సహించేది లేదు



**కొనరావుపేట: జనవరి.17(ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ధూప దీప నైవేద్య అర్చక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దౌలతాబాద్ వాసుదేవ శర్మ పై రాష్ట్ర అధ్యక్షునిగా చెప్పుకుంటున్న నిట్టూరి సతీష్ శర్మ ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని, రాష్ట్ర అధ్యక్షునిపై,అర్చకుల గుర్తింపు కార్డ్‌లు, చండీయాగ నిర్వహణపై ఆధారాలు లేకుండా ఇష్టానుసారంగా ఆరోపణలు చేయడం సరికాదని, ముందు తాను నిర్వహిస్తున్న దేవాలయాలను సక్రమంగా నిర్వహిస్తూ అర్చకులతో సఖ్యతగా ఉండాలని,లేని పక్షంలో తీవ్రమైన పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని రాజన్న సిరిసిల్ల జిల్లా గౌరవాధ్యక్షులు కోనరావుపేట మండల అధ్యక్షులు మరింగంటి కొండమాచార్యులు హెచ్చరించారు. శనివారం రోజున కోనరావుపేట మండల ధూప దీప నైవేద్య అర్చక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ధూ.దీ.నైవేద్య అర్చకుడు నిట్టూరి సతీష్ శర్మ చేసిన వ్యాఖ్యలను తప్పుబట్టారు. రాష్ట్ర అధ్యక్షులు వాసుదేవ శర్మ పై చేసిన ఆరోపణలు అవాస్తవాలని, గౌరవప్రదమైన అర్చక వృత్తిలో ఉండి అబద్ధాలు చెప్పటం మానుకోవాలని, మీ వద్ద ఆధారాలు ఉంటే నిరూపించుకోవాలని లేని పక్షంలో బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసారు. ఈ సమావేశంలో జిల్లా కన్వీనర్, మండల కోశాధికారి పల్లి ప్రశాంత్, ఉపాధ్యాక్షులు మరంగంటి శ్రీనివాసాచార్యులు, అర్చకులు లక్ష్మయ్య, హరిశర్మ, కాశీనాథం, పుట్టయ్య, కృష్ణస్వామి, కుమారస్వామి, సాయికుమార్, కుశాద్రి, కృష్ణలు పాల్గొన్నారు.

# ఆపన్న హస్తం కోసం ఎదురుచూపులు

## శస్త్ర చికిత్స చేస్తేనే నయం అవుతుందంటున్న వైద్యులు

**ఎండపల్లి, జనవరి 17 (ప్రజా జ్యోతి):** శస్త్ర చికిత్స చేయించే స్థోమత లేక ఆమె కుటుంబం ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తోంది. జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం గుల్లకోట గ్రామానికి చెందిన పొన్నం సత్తవ్వ కీ.శే మల్లయ్య దంపతుల కూతురికి కడుపులో నొప్పి వస్తుందని భరించలేని వారు హుటాహుటిన కరీంనగర్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకువెళ్లగా వైద్యులు , పరీక్షించి. ఆమెకు కడుపులో పేగు కి అత్యవసర శస్త్ర చికిత్స చేయాల్సి ఉందని వైద్యులు గుర్తించారు. రెక్కాడితే కానీ డొక్కాడని కుటుంబం



గతంలో తండ్రి మరణించడంతో కుటుంబ భారం తల్లి మీదనే ఆధారపడి ఉంది,తల్లి కూలీ రోజూ పనికి వెళితే తప్ప పూట గడవని పరిస్థితి. లక్షల రూపాయల ఖర్చు అవుతుందని వైద్యులు తెలిపారు. అయితే, డబ్బులు లేక తల్లి దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. ప్రభుత్వం, దాతలు కింది చరవాణి నెంబర్ ద్వారా 9618173327 ఫోన్ పే,గూగుల్ పే,ద్వారా తమకు తోచిన విధంగా సాయం చేయాలని కోరుతున్నారు.

# ఎండపల్లిలో సీఎం కప్ 2026 రెండో విడత క్రీడా జ్యోతి ర్యాలీ నిర్వహణ

## గ్రామీణ క్రీడాకారులను వెలికితీయడమే లక్ష్యం-ఎంపీడీవో డి,కృపాకర్, ఎంఈఓ ఎస్,హరికృష్ణ

**ఎండపల్లి,జనవరి 17, ప్రజా జ్యోతి,** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులు, యువతలో సామర్థ్యాలను అభివృద్ధిపరుచుటకు, క్రీడల ద్వారా ఆరోగ్యకరమైన జీవనశైలి పెంపొందించే విధంగా అలాగే క్రీడల్లో గ్రామీణ పల్లెల్లో ఉన్న క్రీడాకారులను, ప్రపంచ విజేతలను తయారు చేయడమే లక్ష్యంగా నిర్వహించ తలపెట్టిన సీఎం కప్ 2026 కార్యక్రమం విజయవంతం చేయుటకు ఎండపల్లి మండల కేంద్రంలో శనివారం రోజున క్రీడా జ్యోతి ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల అభివృద్ధి అధికారి దొండ కృపాకర్, మండల విద్యాధికారి సముద్రాల హరికృష్ణ మాట్లాడుతూ, ఈ కార్యక్రమము ద్వారా గ్రామీణ క్రీడాకారుల నైపుణ్యాలను వెలికితీయడం,జాతీయస్థాయిలో తెలంగాణను క్రీడలలో అగ్రగామిగా నిలపడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా బాక్సింగ్ కోచ్




నవీన్ ,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్ రెడ్డి,వ్యాయామ ఉపాధ్యాయులు కృష్ణవేణి, ప్రాథమిక,ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, గ్రామ యువత పాల్గొన్నారు,

# గోపులాపూర్‌లో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు

**బుగ్గారం,జనవరి 17(ప్రజాజ్యోతి):** ఆర్బీఐ సహకారంతో విడ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బుగ్గారం సీఎఫ్ఎల్ సెంటర్ ద్వారా జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం గోపులాపూర్ గ్రామంలో వివిఎల్ఎఫ్ఎల్‌సి ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మిల్కూరి యమున ప్రజలకు పొదుపు యొక్క ప్రాముఖ్యత, బ్యాంకు ఖాతాల రకాలు, డిపాజిట్ల విధానాలు, ఆదాయం--ఖర్చుల నిర్వహణ, బడ్జెట్ కేటాయింపు వంటి అంశాలపై వివరించారు. అలాగే ప్రధాన మంత్రి జన్ ధన్ యోజన, పీఎంఎస్‌బీవై, పీఎజెజెబీవై, అటల్ పెన్షన్ యోజన, సుకన్య సమృద్ధి యోజన వంటి ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. ఆర్బీఐ డీఈఏ ఫండ్‌కు సంబంధించిన క్లెయిమ్ చేయని డిపాజిట్ ఖాతాలపై వివరాలు అందించారు. అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే కాల్స్, మెసేజ్‌లు, లింకులకు స్పందించవద్దని, వ్యక్తిగత సమాచారం ఎవరితోనూ పంచుకోవద్దని సూచించారు. సైబర్ మోసాల వల్ల డబ్బులు నష్టపోతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని




తెలిపారు. సహజ మరణం లేదా ప్రమాదవశాత్తు మరణం సంభవిస్తే నామినీకి రెండు లక్షల రూపాయలు, అవయవం కోల్పోయిన సందర్భంలో లక్ష రూపాయల ఆర్థిక భరోసా లభిస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో సీఎఫ్ఎల్ కౌన్సిలర్లు కృష్ణ, రాజు కుమార్, టీజీబీ బీసీ వసంత, ఫీల్డ్ అసిస్టెంట్ నాగరాజు, సర్పంచ్ బిరుపూరి తిరుపతి, ఉప సర్పంచ్ గైని సురేందర్, వార్డు సభ్యులు వేణు, శేఖర్, తిరుపతి, గ్రామస్తులు, యువత తదితరులు పాల్గొన్నారు.

# జనగామ పట్టణ కుమ్మరి సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 17 (ప్రజాజ్యోతి) :** జనగామ పట్టణ స్థానిక కుమ్మరి సంఘం నూతన కమిటీని శనివారం సర్వసభ్య సమావేశంలో సభ్యులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా తాడూరు కేశవులు, అధ్యక్షులుగా నిడిగొండ కృష్ణ, ప్రధాన కార్యదర్శిగా పాల బిందల రమేష్, కోశాధికారిగా కొర్నపాక సత్య కుమార్, ఉపాధ్యక్షులుగా నిడిగొండ విజయకుమార్ సహాయ కార్యదర్శిగా పాల బిందల రాజు, గౌరవ సలహాదారులుగా నిడిగొండ రాములు, నిడిగొండముత్యాలు,



ఇతర కార్యవర్గం ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కార్యవర్గ సభ్యులను సభ్యులందరూ అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ కుమ్మరి కులస్తుల అభివృద్ధికి పాటుపడతామని హామీ ఇవ్వడం జరిగింది.

# మృతురాలి కుటుంబానికి చేయూత



**కొడిమ్యాల,జనవరి 17,(ప్రజాజ్యోతి):** మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన ఐలవేని లక్ష్మీనర్సవ్వ అనే మహిళ కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో మరణించగా మృతురాలి కుటుంబాన్ని సర్పంచ్ సామంతుల గంగవ్వ-అంజయ్య,ఉపసర్పంచ్ గుండు రాజ్ కుమార్ పరామర్శించి 25 కిలోల బియ్యం,2వేల నగదు అందజేశారు. కోలాపురం సంజీవ్,గుండు అఖిల్,దండవేణి హరీష్,కోలాపురంరమేష్,కారోబార్‌సంతోష్,దండవేణిగంగారాం,ఐలవేని గంగయ్య,కొగిలి ఎల్లయ్య తదితరులున్నారు.

# క్రీడలతోనే స్నేహభావం పెంపొందుతుంది

**యువత సన్మార్గంలో నడవాలి**

**డాక్టర్ బానోతు సారంగపాణి**

**ఉత్సాహంగా సాగిన షటిల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్**

**నల్లబెల్లి, జనవరి 17 ( ప్రజా జ్యోతి ):** క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఇవ్వడమే కాకుండా గ్రామాల మధ్య, క్రీడాకారుల మధ్య స్నేహపూర్వక వాతావరణాన్ని పెంపొందిస్తాయని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు డాక్టర్ బానోతు సారంగపాణి అన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని నల్లబెల్లి మండల కేంద్రంలో నిర్వహించిన నల్లబెల్లి. దుగ్గొండి మండల స్థాయి షటిల్ (డబుల్స్) టోర్నమెంట్ ముగింపు వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు.?నల్లబెల్లి గ్రామ సర్పంచ్ నాగెల్లి జ్యోతి ప్రకాష్ ఆధ్వర్యంలో 'పీవీ సింధు బ్యాడ్మింటన్ క్లబ్ణ ఈ క్రీడలను నిర్వహించింది. ఈ సందర్భంగా సారంగపాణి మాట్లాడుతూ. యువత వ్యసనాలకు దూరంగా ఉండి, సన్మార్గంలో నడవడానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులు తమ నైపుణ్యాన్ని ప్రదర్శించడానికి ఇలాంటి టోర్నీలు చక్కని వేదికలని ఆయన పేర్కొన్నారు. పోటాపోటీగా సాగిన ఈ టోర్నమెంట్‌లో క్రీడాకారులు అత్యంత ప్రతిభను కనబరిచారు.?ప్రథమ బహుమతి పండగ తరుణ్, కొత్త గట్టు గణేష్ ద్వయం కైవసం చేసుకుంది. ద్వితీయ బహుమతి సామల రాజు, పులి ఉదయ్ జంట దక్కించుకుంది. ఈ బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నాగెల్లి జ్యోతి ప్రకాష్, ఉప సర్పంచ్ గుమ్మడి వేణు, మాజీ సర్పంచ్ నానబోయిన రాజారాం యాదవ్, మాజీ సొసైటీ డైరెక్టర్ సట్ల శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు. అలాగే పీవీ సింధు బ్యాడ్మింటన్ క్లబ్ అధ్యక్షుడు బోడిగే వంశీ, బొమ్మకంటి అనిల్, చింతకింది కుమారస్వామి, బత్తిని మల్లయ్య క్లబ్ సభ్యులు,పాల్గొన్నారు.

# మేడారం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ డైరెక్టర్ల ప్రమాణస్వీకారం

**ఏటూర్ నాగారం జనవరి 17 ప్రజా జ్యోతి:** మేడారం ట్రస్ట్ బోర్డు చైర్మన్ . డైరెక్టర్ల ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర మంత్రి వర్యులు దనసరి అనసూయ సీతక్కమేడారం జాతర ట్రస్ట్ బోర్డు చైర్మన్ గా ఇర్ప సుకన్య సునీల్ దొర సభ్యులతో ప్రమాణ స్వీకారం ఈఓ వీరస్వామి చేయించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు శ్రీమతి దనసరి అనసూయ సీతక్క ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ మేడారం ట్రస్ట్ బోర్డు చైర్మన్ గా మహిళను నియమించడం కమిటీ సభ్యులను పూర్తిగా మహిళలకు కేటాయించడం చాలా మంచిదని ప్రజా ప్రభుత్వం మహిళలకు పెద్ద పీట వేస్తుందని మేడారం మహా జాతరకు రాష్ట్ర ప్రజలందరూ పాల్గొని అమ్మవార్ల ఆశీర్వాదం తీసుకోవాలని అన్నారుద. ఈ కార్యక్రమంలో ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి జిల్లా నాయకులు, సీనియర్ నాయకులు యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.